ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం, జనవరి 6, 2026





# ఆ ఫ్యాక్టరీతో..
# ప్రాణాలు పోతున్నాయి..



- -ఫ్యాక్టరీకి పరిమిషన్ ఎలా ఇచ్చారు
- -చుట్టుపక్కల గ్రామాల ప్రజాభిప్రాయం ఏది..?
- -ప్రమాదం ప్రబలుతున్న పట్టించుకోరా
- - కెమికల్ ఫ్యాక్టరీ ప్రాణాలతో చెలగాటం
- -కార్మికులకు భద్రత ఉండదా..?
- - ఫ్యాక్టరీలో పని చేసే వారే కాదు ఆయా గ్రామాలు
- - పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం
- -భిక్కనూర్ మండల బందుకు పిలుపునిచ్చిన ప్రజలు..!
- -వార్త ఆగదు నిజం దాగదు


**బిక్కనూరు జనవరి 05 (ప్రజా జ్యోతి)**
బిక్కనూర్ మండలం ప్రాంతంలో ఉన కెమికల్ ఫ్యాక్టరీల వలన డాక్టర్లకు కూడా అంతుచిక్కని సమస్యలతో తలడిల్లుతున్న బాధితులు, ఆసుపత్రిలో చుట్టూ లక్షలు ఖర్చు చేసిన మెరుగు కాని వైద్యం,_మికల్ ఫ్యాక్టరీ వలన ప్రజల ఆరోగ్యం దెబ్బ తిం టున్న విషయం తెలిసి కూడా అధికారులు నిమ్మకునీరతుతునట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.
**ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోరు..?**
వాస్తవంగా_మికల్ ఫ్యాక్టరీ పెట్టాలి అంటే ప్రజాభిప్రాయ




-మిగతా 2లో..

## నిజామాబాద్ జిల్లాలో హత్య కేసులో సంచలన తీర్పు

నిందితుడికి ఉరిశిక్ష విధించిన జిల్లా న్యాయస్థానం



6లో

### సెలవులకు ఊరు వెళ్లేవారు భద్రతా
## నిబంధనలు పాటించాలి

**పౌరులకు కీలక సూచనలు జారీ చేసిన పోలీస్ కమిషనర్**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 5 (ప్రజా జ్యోతి)**
సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు స్వగ్రామాలకు ప్రయాణిస్తున్న నేపథ్యంలో, దొంగతనాలు మరియు నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సూచించారు.

-మిగతా 7లో..



### కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని
## తీర్చిదిద్దుతాం

- రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు
- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 5. (ప్రజాజ్యోతి)**
పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతున్నామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో

-మిగతా 2లో..



# ఆ ఫ్యాక్టరీతో ప్రాణాలు పోతున్నాయి...?

సేకరణ ప్రారంభ దశలోనే జరగాలి. ఆయా గ్రామాల పాలకవర్గం తీర్మానాలతో ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అలాంటిది ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలకు తెలియకుండానే ఆ ఫ్యాక్టరీ నెలకొల్పడం వెనక మతలబు ఏమిటి.?

**ఆ ఫ్యాక్టరీ ప్రాణాలతో చెలగాటం..?**

ప్రజా సమస్యలకు అంతుచిక్కని ఆయా గ్రామాలలో సైతం నెలకొల్పిన భారీ పరిశ్రమలు పెద్ద పెద్ద కెమికల్ ఫ్యాక్టరీల తో ప్రజలకు ప్రాణాపాయంగా మారిన వ్యర్థ పదార్థాలు ఏకంగా వాయు కాలుష్యమే కాకుండా నీటి కాలుష్యం కూడా జరుగుతుంది. భూగర్భ జలాలు కూడా కలుషిత నీరు గా మారుతున్న వైనం. ఇంత జరిగినా పట్టించుకోని అధికారులు

**గుడ్డి గుర్రానికి పండ్లు తోముతున్న యంత్రాంగం?**

ఈ ఫ్యాక్టరీల పై నియమ నిబంధనలు ఉండవా పట్టించుకోరా ప్రాణాలు పోతేనే స్పందిస్తారా, రోజురోజుకు పేట్రే అయిపోతున్న యాజమాన్యాలు, పట్టింపు లేని సంబంధిత జిల్లా యంత్రాంగం, ప్రజా సమస్యల తీవ్ర గురించి ప్రజాభిప్రాయ సేకరణ చేయకపోగా ఫ్యాక్టరీ పై నిఘా పెట్టలేక వెలువడుతున్న వాయు కాలుష్యం కు తగ్గట్టుగా చర్యలు తీసుకోకపోవడం. సంవత్సరంలో కొన్ని నెలలు ఫ్యాక్టరీ బంధు చేయాలన్న వైనం కూడా లేకపోవడం, యాజమాన్యానికి వత్తాసు పలకడం పైన ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**కార్మిక సంఘాల చట్టాలు వీళ్లకు వర్తించవా..!**

పనికొద్దీ వేతనం అని ప్రపంచవ్యాప్తంగా కారల్ మార్క్ ఉద్యమకారుడు కార్మికులారా ఏకంకండి పనికి తగ్గ వేతనం కోసం ఎంతకైనా తెగించాలి. భయపడాల్సిన అవసరం లేదని ఎప్పుడో ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చారు ఎందుకు కార్మికులందరూ సంఘటితమై కొన్ని చట్టాలను ప్రభుత్వం రూపొందించింది. ఆ చట్టాలను కాలరాస్తూ కార్మికుల శ్రమను చమటల పిండి తాగేస్తున్న పరిశ్రమల యజమానులు వీరికి మానవత్వం కూడా లేదని చెప్పవచ్చు

**కార్మికుల సమస్యలను విస్మరించి..!**

పరిశ్రమలలో పనులు వేగవంతంగా జరగాలి లేదంటే పనిలోకి వద్దు మీరు చేస్తారా చేయండి ఇచ్చింది తీసుకోండి లేదంటే వెళ్ళిపోండి. ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాలలో కూడా సెక్యూరిటీ రీజన్ లేకపోవడం ఎంతవరకు సమంజసం.పరిశ్రమలలో స్థానికులకు ముఖ్యంగా 30% నుండి 50% వరకు స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అలాంటిది ఇక్కడున్న పరిశ్రమలు అంతా ఇంతా కాదు వారు చెప్పింది వేదం వారికి ప్రభుత్వం ఇబ్బందులను వర్తించవు ఎందుకంటే స్థానికులను చిన్నచూపు చూడడం వారికి ఎలాంటి వైద్యం, ఆర్థికంగా కుటుంబానికి చేయూత, విద్యాపరంగా, కార్మికుల కుటుంబాల పిల్లల భవిష్యత్తు కొరకు అంతేకాదు వారి ఆరోగ్య దృశ్య హెల్త్ కార్డు, లేబర్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, పరిశ్రమలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు లేకపోవడం పరిపాడిగా మారింది.

**మీరు చేస్తారా వేరే వాళ్ళను తెమ్మంటారా..!**

పరిశ్రమలలో స్థానికులను పక్కనపెట్టి వారికి మొండి చేయించు చూపిస్తూ.. వాళ్ల ప్లేస్ ను అదులుగా చేసుకొని పక్క రాష్ట్రాలైనటువంటి బీహార్ ఝార?ండ్ రాష్ట్రాల నుండి అతి తక్కువ వేతనాలతో కార్మికులను తీసుకొచ్చి పనులు పెట్టుకోవడం వాళ్లతో పనులు చేయించుకోవడం స్థానికులను వెట్టిచాకిల చూడడం ఎంతవరకు సమంజసం దీనిపైన ప్రభుత్వ దృష్టి ఎందుకు పెట్టడం లేదు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్న వ్యసనంగా అధికారులు వ్యవహరిస్తున్నారా.? తక్షణమే వీరి పైన చర్యలు తీసుకోవాలి. విచారణ చేపట్టి అర్హులైన వారికి ఫ్యాక్టరీ తరఫున తగిన మూల్యం చెల్లించాలి. ఆర్థికంగా వారిని బలోపేతం చేసి వారి కార్మికుల అవగాహన సంబంధించి ఉపాధిలో బెనిఫిట్స్ గురించి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తలదించి కార్మికులకు తగు న్యాయం చేసే దిశగా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి.

**కార్మికులకు భద్రత కరువైంది...**

పరిశ్రమల రంగంలో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఒక్కోసారి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంతమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. కార్మికుల ప్రాణాలు పోతున్నా.. యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఆయా గ్రామాలలో ఆ పరిశ్రమలో పనిచేసే కార్మికుల ప్రాంతంలో పరిశ్రమలు ఉన్నాయి. బిక్కనూరు, పెద్దమ్మ రెడ్డి, అంతంపల్లి, బాగిర్తి పల్లి, అయ్యవారిపల్లి, లాంటి గ్రామాలలో వ్యాధులతో అంతుచిక్కని రోగాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న వైనం.

**ఆ పరిశ్రమలో పనిచేసే వారికి ఆరోగ్యపరంగా..!**

ఆరోగ్యపరంగా ఆ కార్మికులకు సరైన సమయానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయక కార్మిక హక్కులను పక్కనపెట్టి యాజమాన్యం ఒంటెద్దు పోకడతో అజమాయిసి చాలా ఇస్తున్నారు. ఈ పర్యవసరంగా కార్మికులకు అంతుచిక్కని వ్యాధులు బ్రెయిన్ స్ట్రోక్, లివర్ ఫంక్షన్, కిడ్నీ ప్రాబ్లమ్స్, ఆర్థరైటిస్, పెరాలసిస్, నిమోనియా, న్యూరాలజీ, ఫిట్స్, రావడం జరుగుతుంది.

**కార్మిక చట్టాలను సైతం..!**

యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. యంత్రాల మధ్య పనిచేసే కార్మికులకు హీట్ రెసిస్టెంట్ ఆప్రాన్లు, గమ్‌బూట్లు, హెల్మెట్లు గ్లౌజులు విధిగా అందించాలి. వీటిని అందించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు మృత్యువాత పడుతున్నారు. బాధితులకు నామమాత్రంగా పరిహారం అందించిన దాఖలాలు అరుదు గా యాజమాన్యాలు చేతులు దులుపుకొంటున్నాయి.

**అందని ఈఎస్ఐ సేవలు..!**

బిక్కనూరు మండలంలో దాదాపు10 వరకు ఆయా చుట్టుపక్కల గ్రామాలలో సైతం పరిశ్రమలున్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 22,800 మంది కార్మికులు గుర్తింపు పొందారు. కానీ వీరికి ఈఎస్ఐ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు.పారిశ్రామిక లో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను చేతులు దులుపుకునే విధంగా ఇంటికి పంపిస్తున్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు రేపటినుండి అని నేరుగా చెప్పేయడం. అత్యవసర వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే తక్షణం 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రితో పాటు అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుతున్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అమ్మో ఆ పరిశ్రమలా..!**

ప్రధాన రాజకీయ కుటుంబాలకు చెందిన వారి చేతిలో ఉన్నాయి. అక్కడ ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నా.. బయటకు రాకుండా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.మండలం లో నిర్వహణ అధికం. ఇక్కడ ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. కానీ వెలుగుచూసిన ఘటనలు కొన్నే. రాజకీయ జోక్యంతో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం, ఆ తరువాత వాటి ఊసు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు.

**కానరాని తనిఖీలు..!**

వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశ్రమలను తనిఖీ చేయాలి. ఇన్‌స్పెక్టరీ ఆఫ్ ఫ్యాక్టరీస్, భూగర్భ గనుల శాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేయాలి. కానీ ఈ అధికారులు ఎక్కడుంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది.ఈ కార్యాలయాలు మాత్రం అధికారికంగా కొనసాగుతున్నాయి. సిబ్బంది కొరత సాకుతో తనిఖీలు సక్రమంగా సాగడం లేదు. పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యాల నిర్లక్ష్యం, భద్రతాచర్యలు పాటించకపోవడం, కార్మిక చట్టాలను అమలు చేయకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కార్మికుల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరముంది.

**పట్టించుకోని కార్మిక శాఖ..!**

జిల్లాలో కార్మిక శాఖ ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోంది. పరిశ్రమలు కార్మికులపై మోపుతున్న భారాన్ని పట్టించుకోవడం లేదు. కార్మిక చట్టాలను అమలుచేయకపోయినా చర్యలు తీసుకోవడం లేదు. కనీసం పరిశ్రమల్లో భద్రతా చర్యలు ఎలా ఉన్నాయో తనిఖీ చేసేందుకు కూడా ముందుకు రాకపోవడం దారుణం ఇప్పటికైనా దృష్టి పెట్టాలి.

**భద్రత గాలికి..!**

కార్మికుల భద్రతను గాలికొదిలేస్తున్నారు. పరిశ్రమల వద్ద కనీస భద్రతా చర్యలు చేపట్టడం లేదు.ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు కోల్పోయే సమయంలో రేటు కట్టి చేతులు దులుపుకొంటున్నారు. కార్మిక చట్టాలు అమలుకావడం లేదు. చనిపోతున్నా పరిహారం దక్కడం లేదు.

### ఇలాంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

**లింగం, పెద్ద మల్లారెడ్డి**



ఈ యొక్క ఫ్యాక్టరీలో నేను ఆరు నెలలు పనిచేశాను అంతలోనే ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. తదుపరి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ డాక్టర్లు పరిశీలించి బాడీలోని అవయవాలు అన్ని దెబ్బతింటున్నాయని అన్నారు. ఏం పని చేస్తున్నారు అని అడిగారు ఫ్యాక్టరీలో పని చేస్తున్నానని చెప్పాను ఆ ఫ్యాక్టరీ వల్ల మీ ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది కనుక మీరు ఆ ఫ్యాక్టరీ లో వీలైనంత త్వరగా మానుకొని మీ ఆరోగ్యాన్ని బాగుపరచుకోండి అని డాక్టర్లు సలహాలు సూచనలు చెప్పడం జరిగింది. దయచేసి ఇలాంటి పరిశ్రమలు పై చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి హానిక రాకుండా నాలాంటి అనా రోగ్య సమస్యలు ఇంకా మిగతా వారికి రాకుండా అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

### భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి

**రాజు, పెద్ద మల్లారెడ్డి**



ఈ ఫార్మా కంపెనీ వలన భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి వాతావరణం పూర్తిగా సహకరించడం లేదు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం అనారోగ్యాలకు గురవుతున్నారు. అంతే కాకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్య ధోరణికి పాల్పడుతుంది. ఈ ఫార్మా కంపెనీ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులనుకోవడం జరుగుతుంది

### నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది

**ప్రశాంత్ పెద్ద మల్లారెడ్డి**



నేను గతంలో ఎమ్మెస్ ఎన్ ఫ్యాక్టరీలో సం వత్స రం పాటు పనిచేశాను ఇందులో పనిచేసిన కాలంలో నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది ఆసుపత్రిలోకి వెళ్తే ఆరోగ్య భద్రత పైన సేఫ్టీ వాడకపోవడం వలన ఆరోగ్యం దెబ్బతిందని ఇప్పుడు నేను ఏం పని చేయాలన్నా ఏం పని చేయలేకపోతున్నాను కుటుంబ పోషణ కూడా భారంగా ఉంది. ఈ ఫ్యాక్టరీ వలన నేను నా ఆరోగ్యాన్ని కోల్పోయాను ఇప్పుడు నా కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది దయచేసి ఆ యొక్క ఫ్యాక్టరీ పైన చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని కోరుతున్నాను.

# కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం

జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, పాయల శంకర్, మీర్ జుల్ఫికర్ అలీ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అనుకున్న రీతిలో పర్యాటకం అభివృద్ధి చెందలేకపోయిందని, రాష్ట్రంలో గతంలో పర్యాటక విధానం అంటూ లేక పోవడంతో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పర్యాటక విధానాన్ని 2025-2030 తీసుకువచ్చామని వెల్లడించారు. పర్యాటకరంగాన్ని పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్శించేందుకు రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదంలు భాగంగానే టూరిజం కాన్‌క్లేవ్,గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని, అనూహ్య స్పందన వచ్చిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆ రంగం వాటాను పెంచడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. కౌలాస్ కోట, నాగన్నమెట్ల బావి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి పర్యాటక పరంగా ఉన్న అవకాశాలను అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేస్తాం. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియా టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో బోటింగ్ సదుపాయం,హరిత హోటల్ పునరుద్ధరణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని దేశంలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ సదుపాయం, రోప్ వే ఏర్పాటు గురించి అధ్యాయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. సిరిసిల్లలో హరిత హోటల్ పెండింగ్ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటామని అన్నారు. హైదరాబాద్ నగరంలోని చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ వంటి చారిత్రక, వారసత్వ ప్రదేశాలకు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్శించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా సుందరీమణులను ఆయా పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా చేసి మన చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి ఘనంగా చాటి చెప్పామని అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 141 మందికి కోర్టు శిక్షలు

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 5. ప్రజాజ్యోతి**

జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 141 మందికి శిక్షలు విధించింది:

కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 2 రోజు జైలు ఉ 12 మందికి 1 రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి)

లి బిక్నూర్ పోలీస్ స్టేషన్: ఇద్దరికీ ఒక్కరోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి)

దోమకొండ పోలీస్ స్టేషన్: ఒక వ్యక్తికి ఒక్క రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి)

సదాశివనగర్ పోలీస్ స్టేషన్: ఒక్క వ్యక్తికి ఒక్క రోజు జైలు శిక్ష (?1000 జరిమానా ఒక్కోరికి)

జరిమానాల పరంగా, కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 73 కేసులకు రూ.76,000, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులకు రూ.11,000, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు రూ.5,000, రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులకు రూ.2,000, బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 కేసులకు రూ.20,000, దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు



రూ.6,000, బీబీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులకు రూ.4,000, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కేసులకు రూ.7,000 జరిమానాలు విధించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 141 కేసులు నమోదు కాగా, మొత్తం రూ.1,48,000/- జరిమానా విధించబడింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ:.

"మీ కుటుంబాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యానికి సురక్షతంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సదాశివనగర్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా కయ్యుల నర్సింలు యాదవ్



**సదాశివనగర్ జనవరి5 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కయ్యాల నర్సింలు యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల గంగారం తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగారెడ్డి, సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు బొంబోతుల లింగ గౌడ్,సి డి సి చైర్మన్ ఈర్షదుద్దీన్, ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్, సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, సర్పంచ్ రాధాబాయి శ్యామ్ రావు, నాయకులు నోముల రూపేందర్ రెడ్డి, గాదారి శ్రీనివాసరెడ్డి, శంకర్ నాయక్, పొన్న దేవేందర్, గ్రామ అధ్యక్షుడు చిన్నన్న, వార్డు సభ్యులు కాట్యాడ హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై బొజ్జ మహేష్

**ఎల్లారెడ్డి, జనవరి-5(ప్రజా జ్యోతి)**

పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కామారెడ్డి పోలీసు కళాబృందం సభ్యులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ విద్యార్థినులు సోషల్ మీడియాలో ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ఏదైనా ఆపద వస్తే 100 నంబర్కు డయల్ చేయాలని సూచించారు. తెలియని నెంబర్తో ఫోన్ కాల్ వచ్చినా, గిఫ్ట్ వచ్చాయి, లోన్లు ఇస్తాం, బహుమతులు గెలిచారంటూ వచ్చే కాల్స్, లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఇతరులకు ఓటీపీలు షేర్ చేయవద్దని కోరారు. సైబర్ నేరాల ఉచ్చులో పడితే 1930కు డయాల్ చేయాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని , హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



మహమ్మద్ రఫత్, పోలీస్ కళాబృందం సభ్యులు, రామచంద్ర, తిరుపతి, శేషా రావు, సాయిలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 5.(ప్రజాజ్యోతి)**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పిట్లం, బాన్సవాడ, కామారెడ్డి ప్రాంతాల్లో స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ పత్రాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తదితర భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఏ ఎం వి ఐ) స్నిగ్ధ స్కూల్ బస్సు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ వాహనానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అలాగే అనుమతించిన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, విద్యార్థుల భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

# గాంధారిలో భక్తి పరిమళం

## శ్రీ కృష్ణ మందిరంలో అతిథి భక్తులకు ఘన సన్మానం

**గాంధారి జనవరి 5(ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ కృష్ణ మందిరంలో సోమవారం భక్తి వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాచలే లకోత్ బాబా ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుంచి విచ్చేసిన భక్తుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుకఉసంజీవ్ యాదవ్, మాజీ సోసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, నేరల్ తండా ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ, జంగం సంతోష్, వీడీసీ ప్రధాన కార్యదర్శి గంగి రమేష్లు అతిథి భక్తులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్లల్ పటేల్, రావు సహాయబ్ రావు, శివాజీ రావు, పోతంగల్ సంతోష్ రావుతో పాటు పలువురు భక్తులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లబనా సమాజ్ కదలిక నేడు గాంధారిలో అత్యవసర సమావేశం

**గాంధారి, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో మంగళవారం ఉదయం లబనా సమాజ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, నాయక్ కార్బరీ, మాజీ ఎంపీపీపీ, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు హాజరు కావాలని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 8, 2026న మహారాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చైర్మన్, లబనా సమాజ్ ప్రముఖ నాయకుడు రామేశ్వర్ నాయక్ ఆరోగ్య దూతగా గాంధారికి తొలిసారిగా విచ్చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని కీలకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి తండా నుంచి నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో రేపు మండల సర్పంచ్, ఉపసర్పంచ్లకు సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా లోక్య నాయక్, బాద్య నాయక్, బంజార నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపినట్లు తాన్ సింగ్ నాయక్ వెల్లడించారు.





# పోతంగల్ ఖుర్దులో తొలి గ్రామ సభ

**గాంధారి, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ ఖుర్దు గ్రామంలో నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వనజ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ సంతోష్ పిలుపునిచ్చారు.



# వరదలతో దెబ్బతిన్న రోడ్లను బాగు చేయండి.

- తక్షణమే 10ఆర్టీసీ బస్సులు మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే
- అసెంబ్లీలో ప్రస్థావించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి, జనవరి-5(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి వరద నష్టాలు, రవాణా సమస్యలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ సోమవారం అసెంబ్లీలో గళం విప్పారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత సంవత్సరంలో సంభవించిన భారీ వర్షాలు, వరదల వల్ల ఏర్పడిన నష్టాలపై సభ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్లారెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చిన భారీ వర్షాలు,వరదల కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, ప్రధాన అంతర్గత రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఆయన వివరించారు. ఈ విపత్తు సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జి మంత్రి శ్రీమతి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సంఘటన స్థలాలను సందర్శించి నష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ధ్వంసమైన రోడ్లకు బదులుగా కొత్త రహదారులకు తక్షణమే అనుమతులు మంజూరు చేసి పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేయాలని పంచాయితీ రాజ్ మంత్రి శ్రీమతి సీతక్కని,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి కొత్తగా 10 నూతన ఆర్టీసీ బస్సులు



మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కోరారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వ బస్సులపైనే ఆధారపడి జీవనం సాగిస్తారని వారి రోజువారీ అవసరాలు, విద్య, ఉపాధి, వైద్య అవసరాల కోసం బస్సులే కీలకమని సభకు స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే ఆర్టీసీ ఎండీకి కలిసి వినతి పత్రం కూడా సమర్పించామని సభ ముఖంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు.ఎల్లారెడ్డి ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా బలంగా ప్రస్తావిస్తూ, ప్రజల పక్షన నిలబడే నాయకుడిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి తన కర్తవ్యనిష్ఠను నిరూపించారు.

## రైతులకు యూరియు అందుబాటులో ఉంది



**మోర్తాడ్ జనవరి 5(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ పాలెం మోర్తాడ్ మరియు డోనపాల్ గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘము లలో యూరియా ఎరువులను మండల వ్యవసాయ అధికారి హరీష్ సోమవారం పరిశీలించాలి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు మోర్తాడ్ మండలనికి 1920 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని మండలంలో 225 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది కావున రైతులు అవసరానికి సరిపడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సిబ్బంది దిలీప్ రైతులు పాల్గొన్నారు

## ఇందిరానగర్ సర్పంచ్ ఉప సర్పంచులను సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

**ధర్పల్లి: జనవరి/ 5 (ప్రజా జ్యోతి)**

నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ ఇటీవల జరిగిన ఎలక్షన్లలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఇంద్రానగర్ తండా సర్పంచ్ మాలవత్ బాలు నాయక్, ఉప సర్పంచ్ గోవిందా నాయక్ లను శాలువాతో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు శాలువాతో పాటు సమస్యలు ఉన్న వాటిని ఆయనకు తెలియజేశారు దానికి సర్పంచ్ ఉపసర్పంచులు వెంటనే స్పందించి సమస్యలన్నీ సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మ, వరలక్ష్మ, మానస, బిల్ల నవీన్, తండావాసులు రామచంద్రనాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ హేమలత అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు



**ఇందల్వాయి, జనవరి 05,( ప్రజాజ్యోతిన్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి హేమలత, గోపి అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలు నెలకొన్న దృశ్య అధికారులకు పలు సూచనలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా సుహాసిని నితిన్

**రెంజల్, జనవరి 05(ప్రజాజ్యోతి ):**

రేంజల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా సుహాసిని నితిన్ ను ఉపాధ్యక్షులుగా విజయ్, మల్లేష్,కార్యదర్శిగా జ్యోతి కార్తిక్, ప్రధాన కార్యదర్శిగా యోగేష్, కోశాధికారిగా సవిత నరేష్, కార్యవర్గ సభ్యులు గా మాధవి సాయిలు, సుమలత రాజు, ధనురి నర్సవ్వ, మాధవ్,అశోక్,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులకు వివిధ గ్రామాల సర్పంచ్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచుల సమస్యల కోసం నిరంతరం కృషి చేసి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## యూరియా నిల్వలపై వ్యవసాయ అధికారి రాజా లింగం తనిఖీలు







**గాంధారి, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో యూరియా సరఫరా సక్రమంగా జరుగుతోందా అనే అంశంపై సోమవారం మండల వ్యవసాయ అధికారి రాజలింగం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పి.ఏ.సి.ఎస్ ముదెల్లి కేంద్రాన్ని సందర్శించి యూరియా నిల్వలను, పంపిణీ కేంద్రం కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా పి.ఏ.సి.ఎస్ గాంధారితో పాటు మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలను కూడా సందర్శించి యూరియా నిల్వలను తనిఖీ చేశారు. గాంధారిలో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలుఉపంపిణీ వివరాలను పరిశీలించి నమోదు విధానం సక్రమంగా ఉందో లేదో నిర్ధారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## నూతన పాలకవర్గ సహకారంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నితిన్ పాటిల్

### 11వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం

**గాంధారి, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ సోమవారం బోరు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో గెలిచిన నెల రోజుల్లోనే బోరు వేయిస్తానని వార్డు సభ్యుడు నితిన్ పాటిల్ ఇచ్చిన హామీని అమలు చేయడం స్థానికుల్లో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుకఉసంజీవ్ యాదవ్, ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, పాలకవర్గ సభ్యుల సహకారంతో చేపట్టారు. బోరు ఏర్పాటుతో వార్డులో తాగునీటి ఇబ్బందులు తగ్గనున్నాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వార్డు సభ్యుడు నితిన్ పాటిల్‌కు 11వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. ఇది ప్రజాప్రతినిధుల బాధ్యతాయుత పాలనకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.



# అద్దె భవనంలో అంగన్‌వాడి కేంద్రం

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),జనవరి05(ప్రజాజ్యోతి)**

మాతా శిశుసంరక్షణలో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు వయసున్న పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య నేర్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ పలు కేంద్రాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలు కునారిల్లుతున్నాయి. దీంతో చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత సంవత్సరం క్రితం కురిసిన మండలంలోని కురిసిన భారీ వర్షాలకు జప్తి జాన్కంపల్లి గ్రామంలో అంగన్ వాడి భవనం పైకప్పు పెచ్చులుడి కింద పడింది. దింతో ఆ భవనం వలన చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు గ్రామంలో గల ప్రాథమికొన్నత పాఠశాల సముదాయంలో గల ఒక భవనం కేటాయించారు.కాగా పాఠశాల విద్యార్థులకు భవనం సరిపోవడం లేదని ఈ భవనంకావాలని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారిని కోరగా మండల విద్యాధికారి అంగన్ వాడి కేంద్రాన్ని మరొక చోట తరలించాలని సూచించారు. కాగా గ్రామంలో భవనం లేకపోవడంతో గ్రామంలో గల రేకుల గదిలో అంగన్వాడి కేంద్రంను తరలించి చిన్నారులకు విద్యను అందిస్తున్నామని టీచర్ సరిత



తెలిపారు.ఈ కేంద్రంలో సుమారు 20 మంది చిన్నారులు విద్యను అభ్యసిస్తున్నారని,భవనం మంజూరు ఉన్న పనులు ముందుకు సాగడం లేదని అధికారులు స్పందించి భవనం నిర్మించేందుకు కృషి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ట్రాక్టర్ యజమానిపై పోలీసుల దాడి ఆరోపణలు

**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**

బోధన్ రూరల్ పోలీసుల తీరుపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ట్రాక్టర్ డ్రైవర్‌కు హెవీ లైసెన్స్ లేదన్న కారణంతో ట్రాక్టర్ యజమానిపై పోలీసులు లాఠీదాడికి పాల్పడ్డారన్న ఘటన బోధన్ నియోజకవర్గంలోని సాలూరు మండలంలో చోటుచేసుకుంది. మంజీర పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సాలూర మండలం మందర్న గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను అడ్డగించి పరిశీలించగా, డ్రైవర్‌కు లైసెన్స్ లేనట్లు గుర్తించారు. త్వరలో లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకుంటానని డ్రైవర్ పోలీసులను వేడుకున్నట్లు తెలిసింది. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న ట్రాక్టర్ యజమాని దిగంబర్‌తో పోలీసులకు వాగ్వాదం చోటుచేసుకుని, ఆయనపై దాడి చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ లేకపోతే చట్టప్రకారం కేసు నమోదు చేయాలి లేదా వాహనం సీజ్ చేయాలని, అంతేగానీ యజమానిని కొట్టడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇదిలా ఉండగా, బోధన్ డివిజన్ పరిధిలో ఇసుక అక్రమ




రవాణా పోలీసులకు ఆదాయ మార్గంగా మారిందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ట్రాక్టర్లు, టిప్పర్ వాహనాల నుంచి డబ్బులు వసూలు చేసినప్పుడే ఇసుక రవాణాకు అనుమతి ఇస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై బోధన్ రూరల్ పోలీసుల వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# తెలంగాణ వర్సిటీలో క్యాన్సర్ నివారణలో ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 5 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం "ప్లాంట్ డైవర్సిటీ, బయో ఇన్నోవేషన్ ఇకోసిస్టమ్ ఉ సస్టైనబిలిటీ ఇన్ చెంజింగ్ వరల్డు అనే అంశంపై అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో క్యాన్సర్‌తో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధుల నివారణలో ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై నిపుణులు విస్తృతంగా చర్చించారు.

ఈ సదస్సులో అజర్‌బైజాన్ దేశానికి చెందిన వృక్షశాస్త్రవేత్త డా. ఫెరోజ్ షా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న వెదురు మొక్కల ఉపయోగాలు, వాటిపై జరుగుతున్న పరిశోధన ఫలితాలను వివరించారు. అరుణాచల్ ప్రదేశ్ బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డా. కృష్ణ చౌలు మాట్లాడుతూ, ప్రపంచంలోనే ఔషధ మొక్కలకు ప్రధాన కేంద్రంగా అరుణాచల్ ప్రదేశ్ నిలుస్తోందని పేర్కొన్నారు.




గుజరాత్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య భావన పాఠక్ మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు ఔషధ మొక్కల నుండి లభించే క్రియాశీల పదార్థాలను జన్యుశాస్త్ర ఇంజనీరింగ్ పద్ధతుల ద్వారా వినియోగించి ప్రభావవంతమైన క్యాన్సర్ ఔషధాలను అభివృద్ధి చేయవచ్చని వివరించారు. విశాఖపట్నం ఎన్ఐఓకు చెందిన శాస్త్రవేత్త డా. దామోదర్ షేనాయ్ మాట్లాడుతూ, సముద్రాల్లో నివసించే శిలీంద్రాల నుండి వెయ్యికి పైగా ద్వితీయ ఉత్పన్నాలు లభిస్తున్నాయని, ఇవి మానవ మనుగడకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

అలాగే కలకత్తాకు చెందిన శాస్త్రవేత్త డా. శాంతను చక్రవర్తి మాట్లాడుతూ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు సహజంగా పెరుగుతున్న స్టీవియా మొక్కల నుండి ఉత్పత్తి చేసే స్ఫటికాలను చ్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చని సూచించారు.

ఈ సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలను తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి అభినందించారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. ఏ. ఏ. హలీం ఖాన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ఆచార్య ఎం. అరుణ, ఆచార్య విద్యావర్ధిని, డా. డి. శ్రీనివాస్, డా. వి. జలందర్‌తో పాటు వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు, విద్యార్థులు మరియు వివిధ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా బాల్ బ్యాట్మెంటన్ కార్యవర్గ సభ్యులుగా సాయికుమార్



**రెంజల్, జనవరి 05(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన పత్రి సాయికుమార్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాకతీయ స్కూల్ ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ సోమవారం రోజున జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక చేయడం జరిగిందని అందులో భాగంగానే కాకతీయ స్కూల్లో వ్యాయమ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పత్రి సాయికుమార్ ను జిల్లా బాల్ బ్యాట్మెంటన్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగిందని వారు తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం సాయి కుమార్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రసాభాసగా మారిన ఓటరు జాబితా సమావేశం.



**బోధన్ జనవరి 5 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశం ఉద్రిక్తతకు దారితీసింది. ఓటరు జాబితాలో ఉన్న లోపాలు, సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నాయకులు తమ అభ్యంతరాలను మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ, ఓటరు జాబితాలోని సమస్యలను నేరుగా పరిష్కరించే అధికారం తమకు లేదని స్పష్టం చేశారు. సమస్యలపై రాతపూర్వకంగా వినతులు ఇస్తే వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. అయితే సమస్యలు పరిష్కరించే అధికారం లేకపోతే సమావేశం ఎందుకు నిర్వహించారని పలువురు పార్టీ నాయకులు ప్రశ్నించడంతో సమావేశం రసాభాసగా మారింది. ఓటర్ల జాబితాలోని లోపాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిపై స్పష్టమైన పరిష్కారం చూపాలని నాయకులు డిమాండ్ చేశారు.

## సొంత నిధులతో బోరు ఏర్పాటుచేసిన మాజీ ఎంపీపీ

**ఇందల్వాయి, జనవరి 05,( ప్రజాజ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామంలో కొలువుదిరిన ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి దృష్టికి తీస్కుళ్లగా తన స్థానికులంగా స్పందించి తన సొంత ఖర్చులతో బోరు మోటర్ నిర్మాణ పనులకు ముందుకు వచ్చారు. ఈ మేరకు సోమవారం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆయన స్వయంగా కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి బోరుబావి డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిలు, రమేష్, ముదిరాజ్ సంఘ పెద్ద మనుషులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లాలో హత్య కేసులో సంచలన తీర్పు

**నిందితుడికి ఉరిశిక్ష విధించిన జిల్లా న్యాయస్థానం**
**కేసును సమర్థంగా దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 5 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన హత్య కేసులో న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. టౌన్ఉం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆటో డ్రైవర్ కండేల సందీప్ హత్య కేసులో నిందితుడిని దోషిగా నిర్ధారించిన కుటుంబ న్యాయస్థానం ప్రత్యేక సెషన్స్ జడ్జిఉకమ్ఉ×××వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి శ్రీ డి. దుర్గా ప్రసాద్ ఉరిశిక్ష విధించారు.

2025 ఫిబ్రవరి 15న ఆటో నడపడానికి వెళ్లిన కండేల సందీప్ తిరిగి రాకపోవడంతో, అతని భార్య శ్రీమతి కండేల లత టౌన్ఉం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో నిందితుడు లాభం కోసం సందీప్‌ను మత్తులోకి తీస్తుల్లి చంద్రాయణపల్లి శివారు అటవీ ప్రాంతంలో రాయితో దాడి చేసి హత్య చేసి, మృతదేహాన్ని కాల్చి ఆధారాలు నశింపజేసి ఆటో, సెల్‌ఫోన్ అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, కోర్టు దోషిగా తేల్చింది.

కోర్టు విధించిన శిక్షలు:

సెక్షన్ 238 బి ఎన్ ఎస్ ఉ 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా సెక్షన్ 307 బి ఎన్ ఎస్ ఉ 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా సెక్షన్ 103 బి ఎన్ ఎస్ ఉ ఉరిశిక్ష, రూ.10,000 జరిమానాఈ కేసును సమర్థంగా దర్యాప్తు చేసిన నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్, కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ రెడ్డి, టౌన్ఉ వి ఎస్ఐ గంగాధర్, కోర్టు లైజన్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, అలాగే పోలీస్ సిబ్బందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# పాఠాలు చెప్పాల్సిన చోట పోలీస్ ఫిర్యాదులు

**-విద్యాశాఖలో కలకలం.**
**-పాఠశాల నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉపాధ్యాయుల వాగ్వాదం**
**-విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!**

**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి వడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోమవారం పాఠశాల రికార్డుల తనిఖీ నిమిత్తం వెళ్లిన మండల విద్యాధికారి శివలింగాలప్పపై, పై అధికారి అన్న గౌరవం లేకుండా ఓ ఉపాధ్యాయుడు దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడని మండల విద్యాధికారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రికార్డుల తనిఖీ సమయంలో అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫోన్లు లాక్కొని పగులగొట్టాడన్న ఆరోపణలను మండల విద్యాధికారి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అయితే ఈ ఘటన మరో మలుపు తిరిగింది. సదరు ఉపాధ్యాయుడు కూడా మండల విద్యాధికారిపై పోలీస్ స్టేషన్‌లో ప్రతిఫిర్యాదు చేయడంతో అసలు నిజం ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అసలు అక్కడ జరిగింది ఏమిటి..**
**తప్పు ఎవరిది...శిక్ష ఎవరికి పడుతుంది**

పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ప్రబోధకులే పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడితే, వారి వద్ద చదువు నేర్చుకోవాల్సిన విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రులలో వ్యక్తమవుతోంది.

# సిరికొండ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మాలవత్ రాంచందర్ ఏకగ్రీవ ఎన్నిక

**నిజామాబాద్ రూరల్: జనవరి, 5 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ధూప్య తాండ సర్పంచ్ మాలవత్ రాంచందర్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మాలవత్ రాంచందర్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులను సమన్వయంతో కలుపుకొని ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సర్పంచ్‌ల ఫోరం ద్వారా గ్రామాల మధ్య సమన్వయం పెంచి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుల్లి పరిష్కారం సాధించేందుకు ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండలంలోని ప్రతి సర్పంచ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్త అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌ల ఐక్యతతో



మండల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు





**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**

ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ ఆర్టీవో శ్రీనివాస్, సిబ్బందితో కలిసి హాజరయ్యారు. అలాగే ఎడపల్లి ఎస్సై రమ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వాడకం ప్రాముఖ్యతపై వివరించారు. చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాధవి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# కేజీవీల్ ట్రాక్టర్ అదుపుతప్పి రైతుకు తీవ్ర గాయాలు.

**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో సోమవారం కేజీవీల్ ట్రాక్టర్ ప్రమాదానికి గురై రైతు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన గంగారం అనే రైతు కేజీవీల్ ట్రాక్టర్‌తో పొలం దున్నేందుకు ప్రధాన రహదారి మీదుగా వెళ్తూ రోడ్డు ధ్వంసం కాకుండా కేజీవీల్‌కు పట్టీలు ధరింపజేశాడు. పొలం వద్దకు చేరుకున్న అనంతరం ట్రాక్టర్‌ను నిలిపి పట్టీలు తీసే క్రమంలో ఒక్కసారిగా ట్రాక్టర్ కదలడంతో అతని కాలుపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో గంగారం కాలు విరిగింది. సమీపంలో ఉన్న తోటి రైతులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన రైతును చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# జానకంపేటలో దొంగల హల్‌చల్..

**పోలీసుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం.**

**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామంలో ఇళ్ల ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనానికి పాల్పడుతుండగా, అదే సమయంలో ఎడపల్లి పోలీసుల పెట్రోలింగ్ వాహనం అక్కడికి చేరుకుంది. పోలీసులు సమీపిస్తున్నారని గమనించిన దొంగలు అప్రమత్తమై, దొంగిలించిన ద్విచక్ర వాహనాలను అక్కడికక్కడే వదిలివేసి చీకట్లోకి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న దొంగలను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అలాగే గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేస్తామని వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామస్తులు కొంత ఆందోళనకు గురైనా, పోలీసుల అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాత్రి పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఎడపల్లి పోలీసులు లాల్ జీ, శంకర్ లను గ్రామస్తులు అభినందించారు.







# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు అభినందనీయం







**ఇందల్వాయి, జనవరి 05,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అంశాలపై గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాలను బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మఠంలా శేఖర్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా వస్తున్న రుణాలను తీసుకుంటూ తిరిగి చెల్లించే విధంగా ఉండాలని ప్రజలు రుణాలను తీసుకొని తిరిగి చెల్లించి ఎలాంటి మొండి బకాయిలు లేకుండా చెల్లిస్తున్న గ్రామీణ ప్రజలకు బ్యాంకు మేనేజర్ అభినందన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిపినందుకు గ్రామీణ ప్రజలను అభినందించారు. డబ్బు నిర్వాణ పులుపు పెట్టుబడుల గురించి అవగాహన కల్పిస్తూ అలాగే బ్యాంకింగ్ రంగంలో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఫోన్ పే గూగుల్ పే ఎటిఎం వంటి వాటిని సురక్షతంగా ఎలా ఉపయోగించాలో చెప్పడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరు కూడా వ్యక్తిగత వివరాలను షేర్ చేయవద్దని మేనేజర్ తెలిపారు. అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి హార్వెస్టర్ ను సంపత్ కుమార్ కు లోన్ ద్వారా ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

### మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నాయకత్వంలో భారీ చేరికలు

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 5**

జుక్కల్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రోజురోజుకు మరింత బలపడుతోంది. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నాయకత్వంలో గులాబీ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వరుస చేరికలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మద్నూర్ మండలానికి చెందిన సీనియర్ నేత, మాజీ మండల చైర్మన్ పండిత్ రావు పటేల్ తమ అనుచర బృందంతో కలిసి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే గారు వారికి పార్టీ తరఫున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ప్రతి కార్యకర్త పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరి రుణం మరువలేనిదని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ పార్టీ నాయకులు, కార్యకర్తల వెన్నంటి తాను ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్,



మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ పటేల్, మాజీ సర్పంచ్ సభ్యులు ధర సురేష్, గఫర్, నాయకులు హనుమంత్ దేవకతే, శంకర్ పటేల్, హనుమంత్, అప్పారావు, మండల యువ నాయకులు వాగుమరే మారుతి తదితరులు పాల్గొన్నారు. ఈ చేరికలతో జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## డోంగ్లీ ఉప సర్పంచ్ శివాజీ రామారావు పటేల్‌కు ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు నివాళులు

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 5**

డోంగ్లీ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డోంగ్లీ ఉప సర్పంచ్ శివాజీ రామారావు పటేల్ నిన్న రాత్రి ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు సోమవారం రోజు డోంగ్లీ గ్రామానికి చేరుకుని, శివాజీ రామారావు పటేల్ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఆపై అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి అశృనయనాలతో తుదివీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు మాట్లాడుతూ, శివాజీ రామారావు పటేల్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నిబద్ధత, నిజాయితీ గల నాయకుడిని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి వారు అందించిన సేవలు మరువలేనివని, ఒక బలమైన నాయకుడిని కోల్పోవడం పార్టీ శ్రేణులకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని పేర్కొన్నారు.



## రహదారి భద్రత నియమాలు పాటించాలి

**ఇందల్వాయి, జనవరి 05,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

వాహనదారుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని మండల కేంద్రంలోని ఇందల్వాయి బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో టోల్ ప్లాజా యాజమాని వీరబాబు సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండిషన్లో ఉండకపోవడం అతివేగం డ్రైవర్ నిర్లక్ష్యం అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతాయన్నారు. వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని ఆయన అన్నారు. వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తమకు తాము తప్పించుకునే విధంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనదారులు భద్రత నియమాలను పాటిస్తూ సుఖవంతమైన జీవితాన్ని ప్రయాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




### సెలవులకు ఊరు వెళ్లేవారు భద్రతా

# నిబంధనలు పాటించాలి

ఈ సందర్భంగా ఇంటి భద్రత, వ్యక్తిగత రక్షణకు సంబంధించిన పలు కీలక నిబంధనలను వెల్లడించారు. పండుగకు ఊరు వెళ్లేవారు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:ఊరు వెళ్లేటప్పుడు నగదు, బంగారం వంటి ఖరీదైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో భద్రపరచాలి. ఊరు వెళు న్నామన్న విషయాన్ని సోషల్ మీడియా పోస్టులు, స్టేటస్‌ల ద్వారా వెల్లడించకూడదు. ఇంటి తలుపులకు బలమైన తాళాలు లేదా సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సీసీ_మెరాలు ఏర్పాటు చేసిన వారు వాటిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించాలి. అపరిచిత వ్యక్తులు కాలనీలో తిరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. శివారు ప్రాంత కాలనీల్లో తాళం వేసిన ఇండ్లను ఉదయం గమనించడం, రాత్రివేళ దొంగతనాలకు పాల్పడే అనుమానితులపై నిఘా ఉంచాలి. ఇరుగు పొరుగు వారిని ఇంటిపై కన్ను వేసి ఉంచమని కోరాలి. పక్కింటి వారి ద్వారా ఇంటి పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడం మంచిది. ఇంట్లో మహిళలు, వృద్ధులు మాత్రమే ఉన్నప్పుడు "సమాచారం", "సర్వే" పేరుతో వచ్చే అపరిచితులను నమ్మరాదు. కాలనీల వారిగా స్వచ్ఛందంగా "గస్తీ బృందాలు" ఏర్పాటు చేసుకోవాలి. దొంగతనాలకు పాల్పడే అనుమానితుల సమాచారం పోలీస్ శాఖకు అందించి నేర నివారణకు సహకరించాలి.

అత్యవసర సమాచారం:

ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి లేదా డయల్ 100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని, పండుగను ఆనందంగా, సురక్షతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు




**ఎల్లారెడ్డి, జనవరి-5(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండలంలోని భవిత భవనంలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8 మంది విద్యార్థిని విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. ఫిజియోథెరపీ చేయడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుందని ఫిజియోథెరపిస్టు అరుణ్ తెలిపారు. దివ్యాంగులు ఎలాంటి నిరుత్సాహ పడకుండా అన్ని రంగాలలో ముందుకు పోవాలని సూచించారు. ఇంటి వద్ద చేసుకునే వ్యాయామాల గురించి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ.

**బోధన్ జనవరి 05 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం రాంపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్, ఉపసర్పంచ్ సురేష్‌లు హాజరై తమ చేతుల మీదుగా పిల్లలకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు తల్లిదండ్రులకు కూడా ఊరటనిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలక వర్గం, అంగన్వాడీ టీచర్, సహాయకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

